నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | జనవరి 22, 2025 | www.navatelangana.com

మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం



నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభించామని మంగళవారం ప్రిన్సిపాల్ చందన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 విద్య సంవత్సరానికి గాను ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. మండలంలోని మైనార్టీ విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల ఎంపిక మెరిట్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 30% మైనార్టీ విద్యార్థులు 10 శాతం ఇతర విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, పూర్తి వివరాల కోసం మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.

అప్రమత్తతే ఆయుధం



- గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకండి : ఎస్పీ సింధుశర్మ

నవతెలంగాణ-కామారెడ్డి

మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారమిక్కడ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులు, హెర్బల్, హెల్త్ కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని మళ్లీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు) మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు. గొలుసుకట్టుగా అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారని హెచ్చరించారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రకరకాల మాయ మాటలతో ఆఫర్లు పెట్టి,ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ మోసాలు చేస్తుంటారని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గ్రామసభల్లో గందరగోళం

- రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల్లో తమ పేర్లు రాలేవంటూ పలువురి ఆవేదన
- భూమి లేకున్నా.. భరోసా పథకంలో తమ పేర్లు ఎక్కించలేదని మరికొందరు..
- మరోసారి దరఖాస్తు చేసుకోవాలంటూ అధికారుల సూచన
- ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని ప్రశ్నిస్తున్న ప్రజలు
- ఆన్‌లైన్‌లో దరఖాస్తులతో ఇంతటి సమస్యలు ఉత్పన్నం కావంటూ పెదవి విరుపు
- వాడీవేడిగా సాగిన సభలు



రామారెడ్డి మండలంలో..



ఎడపల్లి : అధికారులను ప్రశ్నిస్తున్న మహిళలు, గ్రామస్తులు..



వర్నిలో..

నవతెలంగాణ విలేకరులబృందం

ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ రైతు కూలీ భరోసా పథకాల అమలుకు గ్రామాల్లో, మున్సిపల్ వార్డుల్లో మంగళవారం సభలు ప్రారంభమైయ్యాయి. గ్రామాలు, వార్డుల వారీగా నాలుగు రోజుల్లో సభలు పూర్తి చేసి లబ్దిదారులకు పథకాలు అమలు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. కాగా సభల్లో గందగోళం నెలకొంది. పథకాలకు సంబంధించిన అర్హుల పేర్లను సభల్లో అధికారులు చదివి వినిపించగా.. ఎక్కువ సంఖ్యలో ప్రజలు పలు పథకాలకు తమ పేర్లు రాలేవని ఆందోళన చెందారు. అధికారులను ప్రశ్నించారు. కాగా మరోసారి దరఖాస్తు చేసుకోవాలంటూ సూచించగా.. ప్రజలు మండిపడుతున్నారు. ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి సర్వే చేపడితే పూర్తయ్యేదని, అలా కాకుండా తెల్ల కాగితాల మీద దరఖాస్తులు తీసుకుంటూ ఎక్కడ పడేస్తున్నారో అని మండిపడుతున్నారు. పలు గ్రామాల్లో ప్రజలు ఆందోళన చేపట్టారు.

ఏ ప్రతిపాదికన లిస్ట్ తయారు చేశారు..?

రామారెడ్డి : మండలంలోని అన్నారం, బట్టు తాండ, గిద్ద, గొడుగు మర్రి తండా, జగదాంబ తాండ గ్రామపంచాయతీ పరిధిలో అధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల ముసాయిదా లబ్దిదారుల జాబితాను గ్రామ సభలో సంబంధిత అధికారి చదివి వినిపించారు. పేర్ల రాని లబ్దిదారులు ప్రజా పాలన సేవా కేంద్రంలో గాని, సంబంధిత అధికారులకు గాని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తయారుచేసిన లబ్దిదారుల లిస్టు ఏ ప్రతిపాదికన తయారు చేశారని, దరఖాస్తు చేసుకుంటే లబ్దిదారులకు న్యాయం జరుగుతుందా లేదా అని అధికారులను ప్రజలు ప్రశ్నించారు. ప్రభుత్వ గైడ్‌లైన్ ప్రకారము సర్వే నిర్వహించామని, ప్రభుత్వ సూచనల మేరకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, అధికారులు సమాధానం తెలిపారు. గిద్ద గ్రామసభలో తహసిల్దార్ సువర్ణ, అన్నారంలో మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఆర్‌ఐ రవి కిరణ్, పంచాయతీ కార్యదర్శులు సాగర్ గౌడ్, గడ్డం అరవింద్ రెడ్డి, గణేష్, శ్రీకాంత్, ప్రజలు పాల్గొన్నారు.



సదాశివనగర్ : ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

వాడివేడిగా గ్రామసభలు

భిక్కనూర్ : మండలంలోని భిక్కనూర్, అంతంపల్లి, లక్ష్మీ దేవునిపల్లి, మోటాటిపల్లి, సిద్ధ రామేశ్వర నగర్, భాగిర్థిపల్లి గ్రామాలలో మంగళవారం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా రేషన్ కార్డుల కొరకు గ్రామస్తులు అధికారులతో వాగ్వాదం దిగారు. రేషన్ కార్డులు రానివారు ఆందోళన చెందవద్దని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ పథకాలు అందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రాజ్ కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మహేష్ గౌడ్, అఖిల, శ్రీధర్, సుమలత, భార్గవి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు. ప్రజాపాలనలో గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కార్యదర్శులు అన్ని ఏర్పాట్లు, దరఖాస్తు చేసుకోవడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.



అధికారులను నిలదీసిన ప్రజలు

సదాశివనగర్ : మండలంలోని తిమ్మాజివాడి గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లలో అన్ని అవకతకలు జరిగాయని ఆరోపణలు వ్యక్తమైయ్యాయి.164 మంది దరఖాస్తు చేస్తే 31 మందికి కేటాయించారని.. ఇండ్లు ఉన్న వారికే మరోసారి కేటాయించారని పలువురు ఆరోపించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే ఇళ్లను కేటాయించడం సరికాదని అన్నారు. గ్రామంలోని నిరుపేదలకు ఇల్లు కేటాయించలేదని విమర్శించారు. గ్రామస్తులు కొందరు ప్రభుత్వం ప్రకటించిన 31 ఇండ్ల రద్దుచేసి మళ్లీ చైత్రస్థాయిలో పరిశీలించి నిజమైన పేదలకు ఇవ్వాలని అధికారులకు సూచించారు. అధికారులు ఎన్ని చెప్పినా వినకుండా కొద్దిసేపు అధికారుల పైన ప్రశ్నల వర్షం కురిపించారు. అధికారులు గ్రామస్తులను సముదాయించి 31 మంది కాకుండా గ్రామంలో ఇల్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దగ్గి గ్రామసభలో ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో సంతోష్ కుమార్ తిమ్మాజివాడిలో ప్రత్యేక అధికారి ఏఈ సురేష్ వజ్జా పల్లి తండాలో ఎంపీడీవో సంతోష్ కుమార్ కార్యదర్శులు జగన్ .రాజు పాపిరెడ్డి, ఏఈఓ లక్ష్మి ఐకెపి సీసీ గొర్రె రాములు తదితరులు పాల్గొన్నారు.

కుర్నపల్లిలో ప్రజా పాలనలో గొడవ

ఎడపల్లి : మండలంలోని ఐదు గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలలో ఏ ఒక్క నిరుపేద పేద కుటుంబానికి న్యాయం జరగలేదు అంటూ స్థానిక మహిళలు గ్రామస్తులు మండల స్థాయి అధికారుల పనితీరుపై ఆగ్రహ వ్యక్తం చేశారు. మంగల్ పాడ్, జమలం, మరో ఇతర గ్రామాలలో జరిగిన గ్రామసభలో సభ సమావేశం ప్రారంభంలోనే మహిళలు అధికారులను నిలదీశారు.కుర్నపల్లిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అధికారులు తప్పిదాలు చేశారంటూ మహిళలు తీవ్రంగా మండిపడ్డారు. మండల అధికారులు ఇంటింట సమగ్ర సర్వే నిర్వహించ కపోవడం పట్ల చాలా మంది లేదా నిరుపేద కుటుంబాలు నష్టపోయామని, మహిళలతో పాటు యువకులు రైతులు అధికారులు వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న బోధన్ రూరల్ సీఐ విజయబాబు కుర్నపల్లి గ్రామంలో జరుగుతున్న ప్రజా పాలన గ్రామసభకు హాజరై ప్రజలను సముదాయించారు. కుర్నాపల్లి గ్రామ ప్రత్యేక అధికారి గబ్బర్ సింగ్ తో పాటు మాజీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు వెంకయ్య గారి రామిరెడ్డి తో పాటు మాజీ సర్పంచ్ సావిత్రి రవీందర్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నల వర్షం

వర్ని : పలు గ్రామ సభలలో ప్రజల నుంచి అధికారులకు ఎదురు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో ఉపాధి కూలిగా పని చేసిన తమ పేర్లు లేకపోవటం ఏమిటి, మేము గుంట భూమి లేని పేదోళ్ళం అని ఆందోళన చేశారు. పలు గ్రామ సభలలో ప్రత్యేక అధికారులను నిలదీపు చేయటమే సభలు ప్రశాంతతను కోలుపోయిన్నాయి. అధికారుల పని తీరు బాగులేదని ప్రజల నుంచి అసంతృప్తి వ్యక్తం అయినవి. అధికారులు ప్రజల అడుగు అడుగు ప్రశ్నలకు తలపట్టుకొన్నారు.

స్కూల్‌కు వెళ్లమన్నందుకు విద్యార్థి ఆత్మహత్య



నవతెలంగాణ-కంఠేశ్వర్

స్కూల్‌కు వెళ్లమని సూచించినందుకు ఓ విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన నగరంలోని 4వ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాలక్ష్మినగర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ శ్రీకాంత్ వివరాల ప్రకారం.. మహాలక్ష్మి నగర్ లో గల వాసవి పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సాక్షిత్ రెడ్డి (14) స్కూల్‌కు సరిగా వెళ్లడం లేదు. తరుచూ డుమ్మాలు కొడుతున్నాడు. పాఠశాలకు రెగ్యులర్‌గా వెళ్లాలని తల్లి సముదాయించే ప్రయత్నం చేసింది. మంగళవారం స్కూలుకు వెళ్తానని చెప్పిన విద్యార్థి స్కూలుకు వెళ్లకుండా తన తల్లి డ్యూటీ కి వెళ్ళగానే ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పాఠశాలకు రాలేదని స్కూల్ నుంచి తల్లికి ఫోన్ రాగానే ఇంటి నెంబర్‌కు ఫోన్ చేసిన సమాధానం ఇవ్వలేకపోయాడు. ఇంటికి వచ్చి చూసిన తల్లి.. ఉరేసుకొని కనిపించిన బాలుడిని వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

35 మామిడి చెట్లు మాత్రమే కాలాయి

- ఉద్యానవన క్షేత్రం పరిశీలించిన ఉద్యానవన శాఖాధికారిని
- భారీ నష్టం ఏం జరగనట్టు వెల్లడి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



దగ్ధమైన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారిణి

నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్‌తుమ్మెద శివారులో గల ఉద్యానవన క్షేత్రంలో భారీ నష్టమేమీ జరగలేదని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని జ్యోతి తెలిపారు. మంగళవారం అగ్ని ప్రమాదానికి గురైన ఉద్యానవన క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మంటలు రావడానికి గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బయట నుండి మెరుగులు పడి లోపల మంటలు రావడం జరిగిందని తద్వారా ఎక్కువ నష్టం జరగలేదని తెలిపారు. ఉద్యానవన క్షేతంలో జరిగిన పరిణామాలు కమిషనర్‌కు నివేదించనున్నట్టు తెలిపారు.

నిధులు లేక అభివృద్ధి చేయలేకపోతున్నాం

గత ఎనిమిది సంవత్సరాలుగా ఉద్యానవన క్షేత్రాలకు నిధులు లేక అభివృద్ధి చేయలేకపోతున్నామని ఉద్యానవన శాఖ జిల్లా అధికారిని జ్యోతి తెలిపారు. కామారెడ్డి జిల్లాలో భిక్కనూరు లో ఉన్న ఉద్యానవన క్షేత్రంలో కూడా ఇదే పరిస్థితి ఉందని ఆమె అన్నారు. 2017 తర్వాత ఉద్యానవన క్షేత్రాలకు ఎలాంటి నిధులు రాలేవని.. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న వాచ్‌మెన్‌లకు రెండు మూడు నెలలకు ఒకసారి జీతాలు ఇస్తున్నట్టుతెలిపారు. నాగిరెడ్డిపేట్ ఉద్యానవ నక్షత్రానికి త్వరలో ఒక శాశ్వతా ఉద్యానవన అధికారిని నియమించే విధంగా కృషి చేస్తామని ఆమె అన్నారు. పత్రికల్లో వచ్చిన కథనాలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ప్రస్తుతం నిధులు ఏమీ లేకపోవడం వల్ల ఏమీ చేయలేకపోతున్నట్టు తెలిపారు.

ఉపాధి కూలీలతో బుష్ కటింగ్

ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉద్యానవన క్షేత్రం అంతా శుభ్రపరచాలంటే ఉపాధి హామీ కూలీలతో బుష్ కటింగ్ చేయడం ద్వారా ఉద్యానవ నక్షత్రాన్ని పిచ్చి మొక్కలు చెట్లపొదలు తొలగించవచ్చని ఆమె అన్నారు. గతంలో 500 కూలీలతో 15 రోజులపాటు ఉద్యానవనక్షేత్రం అంతా బుష్ కటింగ్ చేయించామని తెలిపారు. ఆమె వెంట హెచ్‌ఓ రామకృష్ణ, కమలాకర్ ఉన్నారు.



సీఐటీయూ ఆధ్వర్యంలో పాదయాత్రగా తరలిస్తున్న వస్తున్న ఆశాలు, సీఐటీయూ నాయకులు.. మద్దతు తెలిపిన వివిధ ప్రజాసంఘాల నాయకులు

ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించకుంటే సమ్మెకు సిద్ధం

- సీఐటీయూ ఆధ్వర్యంలో గర్జించిన ఆశాలు
- రానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలి
- నిజామాబాద్, కామారెడ్డిలో ఆశాల పాదయాత్ర



కామారెడ్డిలో ర్యాలీగా వెళ్తున్న ఆశాలు, సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

'ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18,000/-లు ఫిక్స్‌డ్ వేతనంగా నిర్ణయించాలి. ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్‌ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలి. ఎన్నికల సమయంలో ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే సమ్మెకు సిద్ధమని' ఆశా వర్కర్‌లు స్పష్టం చేశారు. నిజామా బాద్ నగరంలో బోర్గాం బ్రిడ్జి నుంచి వినాయక్‌నగర్, పులాంగ్ మీదుగా ధర్నా చౌక్ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలు పాదయాత్ర చేపట్టారు. అదే విధంగా కామారెడ్డిలో కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనం తరం కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందజే శారు.

నిజామాబాద్‌లో ఆశాల పాదయాత్రను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పాదయాత్రకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడారు. ఆశా వర్కర్ల పాదయాత్రకు ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల గంగాధర్, ప్రజానాట్య మండలి సిర్పలింగం, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, మెడికల్ రిప్స్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రాజ్, లక్ష్మీకాంత్ సంపత్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్ మహాపాద యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆశ యూనియన్ నాయకులు సుకన్య, రేణుక, బాలమణి, రేణుక రమ రాధా విజయ తనుజ వనిత, రేష్మ, లలిత, బాలమణి, భాగ్య, స్వప్న, లావణ్య, కవిత, లక్ష్మి, సాహిర, రేవతి, చందన, మోహన్, ఆజాద్, గణేష్ ఆశాలు పాల్గొన్నారు.



ఆశాల పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న పలు ప్రజాసంఘాల నాయకులు

ఏవోకు వినతి

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి ఆశ వర్కర్లు పాదయాత్రగా కలెక్టరేట్ వరకు చేరుకున్నారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు జె రవీందర్, ఆశ వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు ఇందిర మాట్లాడారు. ఆశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే చేయాలని, కనీస వేతనం రూ.18 ఫిక్స్‌డ్ వేతనంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజశ్రీ, పల్లవి, మంజుల, విజయ, పుష్ప, పద్మ పాల్గొన్నారు.

పథకాల అమలుపై అపోహలు వీడండి

- సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ
- గ్రామసభలో కలెక్టర్‌ల స్పష్టీకరణ





డిచ్‌పల్లి : ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ.. దోమకొండ : దరఖాస్తులు పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి/దోమకొండ/భిక్కనూర్

సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుం దని, రాని వారు ఎలాంటి అపోహలు పడొద్దని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. మంగళవారం ఇందల్‌వాయి మండలంలోని లోలం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.

ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించనున్నట్టు తెలిపారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామ సభ వీటికి ఆమోదం తెలిపింది.

ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్దిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు.రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలు, ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు భరోసా కల్పించారు. గ్రామ సభలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మండల ప్రత్యేక అధికారి వీరాస్వామి, ఎంపిఓ రాజ్ కాంత్ రావు, డిప్యూటీ తహసిల్దార్ శైలజా, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు మేకల సూవర్త, మాజీ సర్పంచ్ గుట్ట గంగాధర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కే మల్లేష్,ఎస్ హెచ్ ఓ మనోజ్ కుమార్, విస్తరణ అధికారి, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పథకాలు అర్హులకు అందేవిధంగా చూడాలి

దోమకొండ : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల ముసాయిదా లబ్ధిదారుల జాబితాలను గ్రామ సభల్లో తెలియ పరచి ఆమోదం తీసుకోనున్నట్టు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం దోమకొండ మండలం లింగుపల్లి, సీతారాంపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో కలెక్టర్ పాల్గొని దరఖాస్తుల కౌంటర్‌లను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశీష్ సంగ్వన్ మాట్లాడుతూ, సాగుకు యోగ్యంగా ఉన్న భూములకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూముల వివరాలు గ్రామ సభల్లో తెలియజేయాలని అధికారులకు సూచించారు. భూమిలేని పేదలు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పనిచేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా లబ్ధి పొందవచ్చని తెలిపారు. కొత్త రేషన్ కార్డు ల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని నిరంతర ప్రక్రియ అని తెలిపారు. లింగుపల్లి గ్రామ సభలో తీసుకుంటున్న దరఖాస్తుల కౌంటర్‌లను పరిశీలించారు. కార్యక్రమలో తహసీల్దార్ సంజయ్ రావు, మండల ప్రత్యేక అధికారిని జ్యోతి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,డిప్యూటీ తహసీల్దార్ రేఖ, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కౌంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ ఆశీష్ సంగ్వన్

భిక్కనూర్ : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల ముసాయిదా లబ్ధిదారుల జాబితాలను గ్రామ సభల్లో తెలియపరచి ఆమోదం తీసుకోనున్నట్టు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం భిక్కనూర్ మండలంలోని భాగీర్తిపల్లి గ్రామంలో జరిగిన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని కౌంటర్‌లు పరిశీలించారు. మండల ప్రత్యేక అధికారిని, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత మాట్లాడుతూ, నాలుగు పథకాలు ఈ నెల 26 నుండి ప్రారంభం అవుతాయని, అర్హత కలవారు దరఖాస్తు చేసుకోవచ్చని, నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు శివ ప్రసాద్, మండల ప్రత్యేక అధికారిని రజిత , జిల్లా ఉద్యాన వన అధికారిని జ్యోతి, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి, రెవిన్యూ, పంచాయతీ, సిబ్బంది, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
బుధవారం | జనవరి 22, 2025 | www.navatelangana.com

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన ఒబిడి హన్మంతు ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి రూ. ఐదువేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఈ ఆర్థిక సహాయం మొత్తాన్ని మృతుడు హన్మంతు కుటుంబ సభ్యులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం అందజేశారు. హన్మంతు అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సాయం పంపించిన సునీల్ రెడ్డికి అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, నూకల బుచ్చి మల్లయ్య, ఊట్నూరి ప్రదీప్, సింగిరెడ్డి శేఖర్, దూలూరి కిషన్ గౌడ్, పూజారి శేఖర్, సాయికుమార్ గుప్తా, మారయ్య అజ్మత్ హుస్సేన్ పాల్గొన్నారు.

భీంగల్ సీఐగా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-భీంగల్ రూరల్



భీంగల్ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పొన్నం సత్యనారాయణ గౌడ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఆయనను ఉన్నతాధికారులు భీంగల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమకం చేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతామన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాపై రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు వాటిల్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సిఐకి సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఆకుకూరలు, పండ్లపై అవగాహన



నేరేడుపండ్లు, మెంతిఆకుకూరతో తయారు చేసిన ఆహార పదార్థాలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణం లోని శ్రీ భాషిత పాఠశాలలో మంగళవారం పిపి-1, పిపి-2, పిపి-3 విద్యార్థులకు జుజుబి(నేర పండ్లు), ఫెనుగ్రీక్ లీవ్స్ (మెంతి ఆకు) యాక్టివిటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నేర పండ్లు, మెంతి ఆకుతో చేసిన ఆహార పదార్థాలు తల్లిదండ్రులు స్వయంగా తయారు చేసి విద్యార్థులతో పంపించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఏఏ కాలాల్లో కాసే పళ్ళ గురించి ఆకుకూరల గురించి తెలుసుకున్నారు. ఈ నేర పండ్లు, మెంతికూర శరీర ఆరోగ్యానికి ఎంత అవసరమో నేర్చుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ.. ఈ యాక్టివిటీ ద్వారా ఈ పళ్ళు ఏ కాలాల్లో కాస్తాయో అలాగే రంగుల గురించి, శరీరానికి అవసరమైన విటమిన్స్ గురించి వివరించారు. అంతేకాకుండా మెంతికూర ద్వారా ఎటువంటి రకాల వంటలు చేయవచ్చు వివరంగా తెలిపారు. ఇటువంటి ఆక్టివిటీస్ అన్నీ కూడా చదువులో ఒక భాగం అని చెప్పారు. వీటి ద్వారా విద్యార్థులకు ఒక నూతన సృజనాత్మకత అలవబడుతుందని వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో ఫ్లెక్సీ రగడ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి 9వ వార్డు యందు మంగళవారం ప్రజాపాలన, వార్డు సభ కార్యక్రమంలో ఫ్లెక్సీ రగడ కొద్దిసేపు ఉద్రిక్తతకు దారితీసింది. ప్రొటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఫొటో ఫ్లెక్సీలో లేకపోవడంతో స్థానిక బిజెపి నాయకులు చిన్నారెడ్డి సంబంధిత అధికారులను అడిగారు. మాట మాట పెరిగి కొద్దిసేపు ఉద్రిక్తతకు దారి తీసింది. గతంలో ఎక్సైజ్ కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి జూపల్లి పర్యటనలో సైతం ఫ్లెక్సీ వార్ ఉద్రిక్తతకు దారితీసింది.

నగరంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ




భూమిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

44వ డివిజన్ ఖలీల్ వాడి, 45వ డివిజన్ వినాయక్ నగర్, 20వ డివిజన్ ఎల్లమ్మ గుట్ట లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్ర మాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ నగర మేయర్ నీతుకిరణ్‌తో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14వ ఫైనాన్స్ ద్వారా ప్రతి డివిజన్‌కు పదిలక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్ నిర్మాణ పనులకు నేడు భూమి పూజ చేయడం సీసీ రోడ్,నిర్మాణ పనులు నాణ్యతతో త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించడంలేదని ధ్వజం ఎత్తారు, ముఖ్య మంత్రి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, కొన్ని నియోజకవర్గాలకు కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఇందూర్ నియోజకవర్గంపై పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు వంద కోట్లు మంజూరు చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లి, ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకుపోయినట్టు తెలిపారు. పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులు సకాలంలో చెల్లించాలని సూచించారు. వార్డు సభల్లో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితా పారదర్శకంగా జరిగేలా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బైకన్ సుధా, మధు, ఆకుల హేమలత, శ్రీనివాస్, న్యాలం రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాతాదారులకు రుణాలు అందించటం అభినందనీయం

- ప్రమాద బీమా చెక్కు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్



చెక్కు పంపిణీ చేస్తున్న ఎఎంసీ చైర్మన్

నామమాత్రపు చార్జీలతో మధ్యతరగతి ఖాతాదారులకు రుణాలు అందించడం అభినందనీయమని పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ మంగళవారం అన్నారు . పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో ఖాతాదారు అయిన ముల్కీ గంగజమునకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష రూపాయల ప్రమాద బీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు బాధ్యతని నిర్వర్తించడం అభినందనీయమని, కేవలం 9 శాతం నెలసరి వడ్డీకే బంగారు ఆభరణాలపై రుణాలను అందిస్తున్నామని, వినియోగదారులకు 24 గంటలు ఏటీఎంలో నగదు అందుబాటులో ఉంచి పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నారని అన్నారు. బ్రాంచి మేనేజర్ చందూర్ రాజశేఖర్ మాట్లాడుతూ మైక్రో ఏటీఎం, ఏఈపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందని, సేవింగ్ పథకాలు ప్రారంభించుటకు కావలసిన ఫొటో జిరాక్సులను బ్యాంకు యందు ఉచితంగా అందజేస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికి రుణాలను అందిస్తున్నామని తెలిపారు. పరిసర గ్రామాలలోని 17 బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించామని, పెన్షనర్లు, ఇతర ఖాతాదారులు బ్యాంకింగ్ కరస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- గ్రామసభల్లో అధికారులు
- జాబితాలో పేరలేకపోతే మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచన

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఏర్గట్ల: ఏర్గట్ల,తాళ్ళ రాంపూర్,బట్టాపూర్ గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన గ్రామ సభను నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, వివిధ పథకాల గురించి ప్రజలకు వివరించారు.దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో డీఎల్పీఓ శివకృష్ణ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివ చరణ్, డిప్యూటీ తహసీల్దార్ విష్ణు వర్ధన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు జాకీర్, రవి, బోజన్న పాల్గొన్నారు.

ముప్కాల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే 'ప్రజాపాలన-ప్రజాసంక్షేమ' పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కోసం మండలంలోని కొత్తపల్లి, వేంపల్లి, నాగంపేట్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన వారందరి జాబితాను ప్రదర్శించి గ్రామ ప్రజల మధ్య లబ్దిదారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో గ్రామ, మండల స్థాయి అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులో లిస్టులో పేరు రానివారు పంచాయితీ కార్యదర్శ వద్ద దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ తెలిపారు. మండలంలోని బాలనగర్, సికింద్రా పూర్, వివేక్ నగర్ తండా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లకు రేషన్ కార్డులకు అర్హులైన వారి లిస్టులు, రైతు భరోసా రానివారి లిస్టులు, ఉపాధి హామీలు పనిచేస్తూ భూమిలేని వ్యవసాయ కూలీల లిస్టులో చదివి వినిపించారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అధికారులు ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్, ఎంపిడిఓ సతీష్, తహసిల్దార్ కిరణ్మయి, అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆర్మూర్: అర్హులైన పేద ప్రజలకు తక్షణమే ఇండ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు .మంగళవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులతో పాటు, అమ్దాద్, ఆంధ్రనగర్, చిమ్రాజ్ పల్లి, కుద్వాన్ పూర్, ఆలూరు గ్రామాల్లో నిర్వహించినన గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లకు అనర్హుల పేర్లు రాశారని, భూములు లేని పేదలు పెన్షన్ లేని కుటుంబాలని కాకుండా ఇతరులకు ఇందిరమ్మ ఇండ్లకు, రేషన్ కార్డులు అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు పేరు రాసుకున్నట్టు తెలుస్తుందని అన్నారు. అర్హులకు మాత్రమే తక్షణమే ఇండ్లు ఇవ్వాలని ఎన్ని చెప్పినా, ఎన్ని సార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించిన ప్రభుత్వ తీరు మారడం లేదని అన్నారు. పేదవాడి కల ఇల్లు ఉండటం అని అది కలగానే మిగులుతుందని, అనర్హులకు ఇస్తే ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, తహసిల్దార్ గజానన్, అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, కౌన్సిలర్ చాలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం గ్రామాల్లో గ్రామసభలను నిర్వహిస్తుందని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని నాగాపూర్, కమ్మర్ పల్లి, చౌట్ పల్లి, అమీర్ నగర్, కోన సముందర్, నర్సాపూర్ గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సభలను నిర్వహించారు. కమ్మర్ పల్లి, నాగపూర్‌లో గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, రైతు భరోసా పథకాలకు అర్హులను గుర్తించేందుకే గ్రామ సభలను నిర్వహిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, జాబితాలో పేరు లేకపోయినంతమాత్రాన ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులుగా ఉండి జాబితాలో పేరు లేకపోతే మరోమారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామసభల్లో పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి ఇటీవల నిర్వహించిన సర్వేలో అర్హులుగా గుర్తించిన లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. ప్రజల సమ్మతితో అర్హుల జాబితాను ఆమోదించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, తహసిల్దార్ ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి సదాశివ్, ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ శరత్, మండల వ్యవసాయ అధికారిని రాజశ్రీ, పంచాయతీ కార్యదర్శులు గంగా జమున, నవీన్, జులేఖ, శాంతి కుమార్, శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది,, నాయకులు పాల్గొన్నారు.

మోర్తాడ్: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు. మండలంలోరి దొనకల్, పాలెం, తిమ్మాపూర్ గ్రామాలలో గ్రామసభలు సోమవారం నిర్వహించారు. తిమ్మాపూర్‌లో జరిగిన గ్రామసభలో ఆర్డీవో పాల్గొని మాట్లాడుతూ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు లాంటి లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒకరిని పరిశీలించి లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో తిరుమల, ఎంపీ ఓ శ్రీధర్, డిప్యూటీ తహసీల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్: ప్రజా పాలనాలో భాగంగా దరఖాస్తులు తీసుకోవడానికి గ్రామ సభలు, వార్డు డివిజన్ సభలను శ్రద్ధానంద్ గంజ్‌లోని మర్చంట్ అసోసియేషన్ వద్ద న్యాలకల్ స్కూల్, నలంద స్కూల్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సాయి కుమార్ (మాజీ కౌన్సిలర్), ఆదే ప్రవీణ్ కుమార్, ఈర్ల శేఖర్, పాశకంటి మహేష్ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. రేషన్ కార్డు లేని వారు ఈ ప్రజాపాలనలో దరఖాస్తూ చేసుకోవాలని, ఖాళీ స్థలం వుండి ఇండ్లు లేని పేదవాళ్ళు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పనిచేసిన వ్యవసాయ కూలీలు ఇందిరమ్మ భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఈ సభలు ప్రతీ గ్రామ, వార్డు డివిజన్‌లలో ఈ నెల 24 వరకు జరుగుతాయని, దీన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భీంగల్ రూరల్: భీంగల్ మండలంలోని పల్లికొండా,లింగపూర్, గోన్ గోప్పుల,చెంగల్, సంతోష్ నగర్ తండా, పీకే తండా, దేవక్కపేట్, తాళ్లపల్లి తండాలో గ్రామసభలు నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు చేకూరేలా చూస్తామని ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్ అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల జాబితా, రేషన్ కార్డుల జాబితా, గ్రామ సభలలో ప్రజల సమక్షంలో లబ్ధిదారుల లిస్టులను చదివి వినిపించారు. జాబితాను ఆమోదించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇంకా ఎవరైనా జాబితాలో పేరు రాని వారు ఉన్నట్లయితే వారికి ప్రత్యేక కౌంటర్ ద్వారా దరఖాస్తులు కూడా స్వీకరించడం జరిగిందని ఎంపీడీవో సంతోష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ షబీర్, ఎంపీఓ జావేద్ అలి, డీటీలు శ్రీనివాస్, అశ్విన్, సూపరింటెండెంట్ భీమ్ రావు, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాల్కొండ: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న అమలు చేయనున్న పథకాలకు మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలవద్ద లబ్దిదారుల ఎంపిక కోసం ఏర్పాటుచేసిన గ్రామ సభలు వాడి వేడిగా కొనసాగాయి. ప్రజలు అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని వన్నెల్-బి, బోదేపల్లి, చిట్టాపూర్, శ్రీరాంపూర్ గ్రామాల్లో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో అధికారులు ఈ పథకాల అర్హుల వివరాలు ప్రకటించారు. వివరాలు విన్న తర్వాత గ్రామల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కేవలం కొంతమందికి మాత్రమే ఎంపిక చేసి, చాలా మంది అసలైన అర్హులను పక్కనబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సర్వేను సరైన విధంగా నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పథకాలకు అర్హత ఉండి జాబితాలో పేరు లేక ఎంపిక కానీ వారు నిరాశ చెందవద్దని, మరోసారి మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.

డిచ్‌పల్లి: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చుతుందని, దానిలో భాగంగానే ఈ నెల 26న నాలుగు పథకాలను అమలు చేస్తుందని, ఇదే కాకుండా మిగిలిన హామీ అమలు చేసి తీరుతుందని, ఉమ్మడి జిల్లాల ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్ పేర్కొన్నారు. ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభ మొదటి రోజు మండలంలోని రాంపూర్-డి లో తారాచంద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, అమృత పూర్ గంగాధర్, గుట్ట గంగాధర్, చిన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, అమ్సన్ పల్లి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నుండి ఈనెల 24 వరకు డిచ్ పల్లి మండలం లోని ధర్మారం బి,నడ్పల్లి, నడ్పల్లి తండా, ఇందల్ వాయి మండలంలోని లోలం, అమ్సన్ పల్లి,కోత్త కోరుట్ల తండా, ఇందల్ వాయి, గన్నరం గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలలో ఇప్పటి వరకు అయా పథకాలు రాని వారు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని,రాని వారు ఏలాంటి అపోహలు పడవద్దని సూచించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి అధికారులు గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన ఇంతకు ముందే పూర్తి చేసినట్లు వివరించారు సమావేశంలో మండలాల ప్రత్యేక అధికారులు యేహన్, వీరాస్వామి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు అనంతరావు, శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్లు ప్రభాకర్, వెంకట్ రావు, ఎంపిఓ రాజ్ కాంత్ రావు, గ్రేడ్ వన్ కార్యదర్శి నిట్టు కిషన్ రావు, పంచాయతీ కార్యదర్శులు కవిత, మేముల దివ్యా, బలకృష్ణ, జయశ్రీ, అశ్వంత్, అశోక్, రజని, పాండు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీ కాంత్ కుమార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోహన్, శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్లు గంగా ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ విమలా బాయి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి లక్కమోల్ల దత్తాద్రి పాల్గొన్నారు.



ఆర్మూర్: అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



మోర్తాడ్‌లో..



డిచ్‌పల్లి : మాట్లాడుతున్న తారాచంద్ నాయక్

హమాలీ రేట్లను పెంచుతూ జీవో విడుదల

- సమ్మె ఫలితంగానే జీవో : ఏఐటీయూసీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సివిల్ సప్లై కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఏడురోజులు సమ్మె చేస్తే ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చి హమాలీ రేట్లను పెంచుతూ జి.ఓ.విడుదల చేసిందని ఏఐటియుసి సివిల్ సప్లయిస్ హమాలీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వై. ఓమయ్య సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ అంబదాసు రాజేశ్వర్‌కి అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ స్వీట్లు పంచుకొని మంగళవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లయిస్ శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి, హమాలీల సమ్మెకు సంఘీభావం మద్దతు తెలియజేయటమే కాకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావటంతో మంత్రి హమాలీ కార్మిక సంఘాల నాయకులతో సంప్రదింపులు జరిపి సమ్మెను ఆపాలని కోరటంతో సమ్మెను విరమించటం జరిగిందని ఆయన తెలిపారు. 04.10.2024న జరిగిన చర్చల ఫలితంగా అంగీకరించిన వాటికి జి.ఓ.విడుదల చేసినందుకు సివిల్ సప్లయిస్ కమిషనర్ చౌహన్, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. హమాలీ రేట్లను రూ.26 శాతం నుండి రూ.29శాతం పెంచి జి.ఓ.విడుదల చేసి వెంటనే బకాయి హమాలీ రేట్లను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం 500ల మెట్రిక్ టన్నుల గోడౌన్‌లో పనిచేసే మహిళలకు రూ.6000, 10వేల మెట్రిక్ టన్నుల గోడౌన్‌లలో పనిచేసే మహిళలకు రూ.6500, ఆపైన ఉన్న గోడౌన్‌లలో పనిచేసే మహిళలకు రూ.7,000 పెంచి మహిళా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా సుప్రీం కోర్టు తీర్పును ఆపహాస్యం చేయటమేనని అన్నారు. దసరాకు ఇచ్చే బోనస్, ఇన్సెంటీవ్ గతంలో ఇచ్చిన రూ.6500నుండి రూ.7500లకు పెంచి చెల్లిస్తామని చెప్పినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. దసరాకు హమాలీ కార్మికులకు ప్రతి సంవత్సరం ఇస్తున్న స్వీటు బాక్స్ రేటును రూ.800 నుండి రూ.900లకు పెంచి చెల్లించటం శుభపరిణామని ఆయన అన్నారు. హమాలీ కార్మికుల దహన సంస్కారాలకు రూ.20వేలు గతంలో చెల్లిస్తుంటే నేడు విడుదల చేసిన జిఓలో ఆ విషయాన్ని పొందుపర్చకపోవటాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రభుత్వం వెంటనే జి.ఓ.ను సవరించి రూ.30వేలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లిస్తున్నట్లు చెల్లించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ .దేవేందర్, బాజన్న ,రాజశేఖర్, వెంకట్, మౌలానా, మోహన్, కైసర్, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓయు అభివృద్ధిలో భాగస్వాములను చేయండి

- పూర్వ విద్యార్థుల సమావేశంలో కోటపాటి

నవతెలంగాణ-ఆర్మూర్



వీసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కోటపాటిత

ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్ క్యాంపస్‌లో వివిధ కాలేజీల విద్యార్థి సంఘ ఎన్నికలలో గెలిచిన 1977 -88 వరకు గెలిచిన బ్యాచ్‌ల నాయకులు మంగళవారం ఓయూ క్యాంపస్‌లో సమావేశమయ్యారు. సుమారు 50 మంది గతంలో ఉస్మానియాలో చదువుకొని 1977 నుండి 1988 వరకు విద్యార్థి సంఘ ఎన్నికల్లో గెలిచిన నాయకులు పట్లోల్ల శశిధర్ రెడ్డి (మెదక్ మాజీ ఎమ్మెల్యే, ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్‌లో అధ్యక్షుడు) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి వైస్ ఛాన్సలర్ కుమార్‌ను కలిసి ఉస్మానియా యూనివర్సిటీని అగ్రగామిగా నిలబెట్టడానికి తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. తమను ఓయూ అభివృద్ధిలో భాగస్వాములుగా చేయాలని కోరారు. కోటపాటి నరసింహం నాయుడు 1984 - 85 లో ఓయూ బిఈడి కాలేజీ విద్యార్థి సంఘానికి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. వారితో పాటు దాసోజు శ్రావణ్, అయచితం శ్రీధర్ రావు, కోడలి కృష్ణారావు, ప్రదీప్ రెడ్డి, రాజ మహేందర్ రెడ్డి, వాయునందన్, రుక్మాజి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితపై మార్ఫింగ్ ఫోటోలు పోస్ట్ చేయటం దిగజారుడు రాజకీయం

- మేయర్ దండు నీతూ కిరణ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

సామజిక మాధమాల ద్వారా ఎమ్మెల్సి కవిత మార్ఫింగ్ ఫొటోలను అరవింద్ ధర్మపురి ఆర్మీ అనే ఐడితో పోస్ట్ పెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే సామజిక మధ్యమాల నుండి ఆ పోస్టులను తొలగించాలని కోరుతూ నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ మంగళవారం ఇంచార్జి కమిషనర్ అఫ్ పోలీస్ సింధు శర్మని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ.. ఎంపీ అరవింద్ ధర్మపురి అనుచరులు విచ్చలవిడిగా కనీసం మహిళల ప్రజా ప్రతినిధి అనే గౌరవం లేకుండా మార్ఫింగ్ ఫొటోతో కించపరచటం సిగ్గు చేటని అన్నారు. కార్యక్రమంలో మేయర్ తో కలిసి బి. ఆర్. యస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ కార్పొరేటర్ విశాలిని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ

- తక్కువ మొత్తంలో రావడం పట్ల లబ్ధిదారుల ఆవేదన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకోత్తుర్ గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం చెక్కులను మంగళవారం అందజేశారు. గ్రామానికి చెందిన రేగూరి రాజుకు రూ.17వేల 500, అలకుంటా గంగాధర్‌కు రూ.10వేల 500, సంత భూదేవికి రూ.12వేల 500 ఆర్థిక సహాయం చెక్కులను ప్రభుత్వ మంజూరు చేసింది. ఈ చెక్కులను స్థానిక బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మాలాంటి వారికి ఎందరికో ఆపద ఉన్నవారికి ఆర్థిక సాయం చెక్కులను అందించి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆదుకున్నారని గుర్తు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లక్ష రూపాయలు ఖర్చు అయితే కనీసం రూ.70 వేల వరకు వచ్చేవని, ఇప్పుడు రూ.4 లక్షలు ఖర్చు అయితే రూ.17వేల 500 రావడం చాలా బాధగా ఉందని వాపోయారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెడ్డు కిరిటి, నాయకులు నోముల నరేందర్, తెడ్డు రాజన్న, బక్కూరి గోపి, ఏలేటి లింగారెడ్డి, అరుణ్, చక్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకకు బిబిపేట్ రైతులు



నవతెలంగాణ-కామారెడ్డి

బీబీపేట మండలానికి చెందిన రైతులు, రైతు నాయకులు మంగళవారం పొగాకు పంట పండించే తీరును పరిశీలించేందుకు దుబ్బాక మండలం వెళ్లారు. దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో అక్కడి రైతులు సాగు చేస్తున్న పొగాకు తోటను బిబిపేట మండల రైతు నాయకులు పరిశీలించి రైతులతో మాట్లాడి పంట పండించే విధానం, ఆ తర్వాత దాని విక్రయించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వెళ్లిన వారిలో జనగామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, యాడారం మాజీ సర్పంచ్ వెంకట్రావు, మల్కాపూర్ మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి, శంకర్‌గౌడ్, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఎంపిటిసిలు భూమాగౌడ్, లక్కర్స్ రవి, నాయకులు బాపిరెడ్డి తదితరులు వెళ్లారు.

పలు గ్రామాల్లో పల్లెనిద్ర



నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్టు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారగౌడ్ తెలిపారు. మండలంలోని లింగంపల్లి, సజ్జనపల్లి, ఎక్కపల్లి, మంబోజిపేట్, కొండాపూర్ గ్రామాలలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్‌రావు ఆదేశానుసారం పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాత్రివేళ ప్రజలతో మమేకమై అక్కడే పల్లెనిద్ర చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకు రైతు భరోసా

• సబ్ కలెక్టర్ కిరణ్మయి



నవతెలంగాణ-నిజాంసాగర్

సాగుకు ఉపయోగించే భూములన్నింటికీ రైతు భరోసా ఇవ్వనున్నట్టు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. మంగళవారం మండలంలోని మల్లూరు, అచ్చంపేట, వెల్గనూరు, వడ్డేపల్లి, నర్వ, హసన్‌పల్లి గ్రామాలలో గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. వెల్గనూర్ ప్రజాపాలన గ్రామ సభకు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్ల ముసాయిదా లబ్దిదారుల జాబితాలను గ్రామ సభలో తెలియపరచి గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ నెల 26 నుంచి నాలుగు పథకాలు అమలు కాబోతున్నాయని వివరించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి బిక్షపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్, అచ్చంపేట సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లికార్జున్, పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

• ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు తెలిపారు. మంగళవారం మండలంలోని లచ్చన్ పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యేను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్, ప్రధానోపాధ్యాయులు శివరాం, మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుటుంబ సభ్యులు సౌజన్య రమేష్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ధరాస్ సాయిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తులు చేసుకోండి..

అర్హులైన వారు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు అన్నారు. మంగళవారం మద్నూర్, డోంగ్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఆన్‌లైన్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా డోంగ్లి మండలం ధోతి గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నెల 26 నుంచి ప్రభుత్వం అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమాల్లో మద్నూర్ ఏఎంసీ చైర్మన్ సౌజన్య, రమేష్, వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, డోంగ్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు, డోంగ్లి మండల తహసీల్దార్ రేణుక చౌహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తుల కళ్యాణోత్సవం

నవతెలంగాణ-కామారెడ్డి

మాచారెడ్డి మండలంలోని చుక్కపూర్ గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తుల కళ్యాణోత్సవం మంగళవారం భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవ మూర్తుల కళ్యాణ మహోత్సవానికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాల్లో బాధిత కుటుంబాలను ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ మంగళవారం పరామర్శించారు. మండలంలోని ఎక్కపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ విఠల్ తండ్రి, అదేవిధంగా లింగంపేట్ మాజీ ఎంపీపీ ముదాం సాయిలు మామయ్య ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భవానిపేట్ గ్రామ సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు పుట్నాల మనోహర్ మనుమరాలి నామకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దివిటి రమేష్, కోర్పోల్ మాజీ సర్పంచ్ కవిత నర్సింలు, మాజీ ఎంపీటీసీలు కిరణ్ గన్నునాయక్, విఠల్, రూపుసింగ్, పార్టీ సీనియర్ నాయకులు గుండ బాలకిషన్, పర్వయ్య సందీప్, సంపత్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, పరందాములు, భాస్కర్, సాయిలు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బీటీఎస్ వద్ద విద్యుత్ లైట్స్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-దోమకొండ

బిటియస్ బస్టాండ్ వద్ద లైట్ ఏర్పాటు చేయాలని కోరుతూ మండలంలోని లింగుపల్లి గ్రామంలో గ్రామ సభను పరిశీలించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమలగౌడ్ మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేషనల్ హైవే నుంచి బీటీఎస్ బస్టాండ్ వద్ద విద్యుత్ లైట్స్ లేనందున దోమకొండ మండలానికి వెళ్లే మార్గంలో బీబీపేట్ మండలాలతో పాటు దుబ్బాక ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన చౌరస్తా అయిన బీటీఎస్ బస్టాండ్‌లో లైట్స్ లేకపోవడంతో అక్కడ రాత్రి సమయంలో చాలా చీకటిగా ఉండటంతో పాటు మహిళలు, వృద్ధులు భయానికి గురవుతున్నారని తెలిపారు. దూర ప్రాంతాలైన నిజామాబాద్, హైదరాబాద్, కామారెడ్డి వైపు నుంచి వచ్చి వెళ్లే ప్రయాణికులు ఎక్కువగా ఈ బిటిఎస్ చౌరస్తా బస్టాండ్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారని, బిటిఎస్ చౌరస్తా వద్ద గతంలో కిరాణా దుకాణం ఉండేదని, ఆ దుకాణం ఉదయం నుంచి రాత్రి 11 గంటల వరకు తెరచి ఉన్నందున అక్కడ లైట్స్ ఉండేవని తెలిపారు. ప్రస్తుతం అక్కడ కిరాణా దుకాణం తీసివేశారని, బిటిఎస్ చౌరస్తాలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి ప్రజలు, ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, దోమకొండ టౌన్ అధ్యక్షుడు సీతారాం మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ సాయిలు, మాజీ సర్పంచ్ సాయిలు, గ్రామ అధ్యక్షుడు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కవల దూడలకు జన్మనిచ్చిన ఆవు



ఆవుకు కవల దూడల జననం

నవతెలంగాణ-పొతంగల్

మండలంలోని సుద్దులం గ్రామంలో కడపల లక్ష్మన్‌కు చెందిన ఆవు మంగళవారం రెండు దూడలకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఆవు, దూడలు ఆరోగ్యంగా ఉన్నట్లు రైతు తెలిపారు.

కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే కార్మికులకు ఈ.పీ.ఎఫ్, ఈ.ఎస్.ఐ సౌకర్యంతో పాటు అందరికీ సమాన పనికి సమాన ఇవ్వడంతో మంగళవారం సిఐటియు మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజనర్సు, జిల్లా కార్యదర్శి మహబూబ్, ప్రభాకర్, మాట్లాడుతూ.. వారం రోజుల క్రితమే, చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డికి తమ సమస్యలను వివరించడంతో వెంటనే స్పందించి సుమారు నాలుగు సంవత్సరాల నుంచి బకాయిపడ్డ ఇపిఎఫ్, ఇఎస్ఐలు, అందరికీ మూడు నెలల జీతం అందజేశారని తెలిపారు. అలాగే పాత కొత్త తేడా లేకుండా అందరికీ సమాన వేతనం చేశారని ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల తరపున చైర్‌పర్సన్‌కు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి, సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, కాత్రియాల ప్రభు, దీపక్, దీవెనమ్మ, శివ రాజవ్వ, భూలక్ష్మి ఎల్లవ్వ, లక్ష్మి కార్మికులందరూ సుమారు 400 మంది కార్మికులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్, కాయిల్స్ చోరీ

నవతెలంగాణ-పొతంగల్

మండలంలోని కొడిచర్ల గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్స్ ఆయిల్, కాపర్ కాయిల్స్‌ను గుర్తు తెలియని దుండగులు దొంగిలించినట్టు ఏఈ కొత్తూరు యోగేష్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



విద్యార్థులకు పాఠాలు చెబుతున్న ఎంఈఓ

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాజంపేట్ మండల ఎంఈఓ పూర్ణచందర్ తెలిపారు. మంగళవారం మండలంలోని తలమడ్ల గ్రామంలో ఉన్న ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. గ్రామ సమీపంలో ఉన్న పౌల్ట్రీ ఫామ్‌లో 26 మంది బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. విద్యార్థుల హాజరు పట్టిక, తరగతి గదులు, విద్యాబోధన పరిశీలించి విద్యార్థులతో ఉపాధ్యాయుల విద్యా బోధన గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, గంగామోహన్, ఉపాధ్యాయ బృందం, సిఆర్‌పి సాయిరెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పేలిన ట్రాన్స్‌ఫార్మర్

• ఫైరింజన్ల సాయంతో మంటలు ఆర్పివేత

నవతెలంగాణ-కామారెడ్డి

పట్టణంలోని సిరిసిల్ల రహదారిలో రాజీవ్‌పార్క్ పక్కన ఉన్న 33/11 సబ్‌స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదవశాత్తు పేలింది. ఈ సబ్‌స్టేషన్ సిరిసిల్లా కరీంనగర్‌కు వెళ్లే రోడ్డుకు పక్కనే ఉండడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఒకవైపు రోడ్డును మూసివేశారు. సబ్‌స్టేషన్‌కు అరకిలోమీటర్ మేర వాహనదారులను, పాదచారులను ఎవరినీ వెళ్లనివ్వలేదు.

ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఆయిల్ వస్తూ మంటలు ఎగిసి పడుతుండడంతో ఫైరింజన్ల సాయంతో మంటలు ఆర్పివేశారు. ఈ సబ్‌స్టేషన్ పక్కనే రైస్‌మిల్ ఉండడంతో మంటలు అటువైపు వ్యాపించకుండా ఫైర్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు.



డివైడర్-సెంటర్ లైటింగ్

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

• కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సుతారి రమేష్

నవతెలంగాణ-కామారెడ్డి (బీబీపేట్)

బిబిపేట్ మండల కేంద్రంలోని డివైడర్-సెంటర్ లైటింగ్, మండల అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సుతారి రమేష్ తెలిపారు. మంగళవారం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాంరెడ్డిపల్లి నుంచి అంబారిపేట్ బీటీ రోడ్, తుజల్‌పూర్ నుంచి నందగోకుల్ బీటీ రోడ్, శివరాంరెడ్డిపల్లి నుంచి మానేరు డ్యాం బీటీ రోడ్, బీబీపేట్ ఎస్సీ కాలనీ నుంచి నందగోకుల్ బీటీ రోడ్, యడారం రోడ్ నుండి చెలక బీటీ రోడ్, బీబీపేట్ బస్టాండ్ నుండి తహసీల్దార్ ఆఫీస్ బీటీ రోడ్, వి సాయినాథ్ ఇల్లు నుండి కుమ్మరి గల్లి (బల్ల పోచయ్య హౌస్) బీటీ రోడ్, హనుమాన్ గుడి నుండి ముదిరాజ్ గల్లి ఓహెచ్ఎస్ఆర్



షబ్బీర్ అలీకి వినతిపత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్

ట్యాంక్ వరకు బీటీ రోడ్, ఇలా చాలా రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందని తెలిపారు. అలాగే బీబీపేట్ మండల హెడ్ క్వార్టర్‌లో డివైడర్‌తో కూడిన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బిబిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని విజయసాయి హైస్కూల్‌లో బోధన్ పట్టణ సిఐ వెంకటనారాయణ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు దాటిన విద్యార్థులు మాత్రమే వాహనాలు నడిపేలా చట్టం ఉందన్నారు. చట్ట పరిధిలోనే ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని దానిని ఉల్లంఘించిన వారిపై, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయనున్నట్టు హెచ్చరించారు. ఒకసారి కేసు నమోదు చేసిన తర్వాత విద్యార్థులకు భవిష్యత్తులో ఇబ్బందులు పడవలసి వస్తుందని తెలిపారు. అనంతరం బోధన్ ఎం.వి.ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాఫిక్ అవగాహన అనేది జీవితంలో ఒక భాగమని తెలిపారు. ప్రతినిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్టులు, టూవీలర్ పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలన్నారు. పాదచారులు నడిచేటప్పుడు అప్రమత్తతతో ఉండటానికి కావలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. బోధన్ మండల ఎంఈఓ నాగయ్య మాట్లాడుతూ.. 'మీ తల్లిదండ్రులను మీరు ఇబ్బంది పెట్టి వెహికల్స్ తీసుకొని వారికి మనసు బాధపడేటట్టు చేయవద్దు. ఇప్పటివరకు ఎవరికైతే వెహికిల్స్ మీద వస్తున్నారో వారు రేపటి నుంచి వేరే ఏర్పాట్లు చేసుకోవాలి.' అని సూచించారు. తెలియకుండా జరిగే ప్రమాదాలను మనము ఆపేటట్లుగా పరిసరాలను గమనించుకుంటూ నడవవలసి ఉంటుందని విద్యార్థులే రేపటి భవిష్యత్తు తరాలకు నాయకులని పేర్కొన్నారు. విద్యార్థుల మీద భారత దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని మీరు చేసే చిన్న చిన్న తప్పిదాల వలన మీ తల్లిదండ్రులకు ఇబ్బంది కలగచేయకుండా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, మేనేజర్ చక్రవర్తి పాల్గొన్నారు.

స్థానికంలో సత్తా చూపిస్తాం

• కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త షౌకత్

నవతెలంగాణ-తాడ్వాయి

వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చూపిస్తామని కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షౌకత్ అలీ అన్నారు. ఆయన సోమవారం రాత్రి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆదేశాల మేరకు ఎండ్రియాల్ గ్రామంలో చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడపగడపకూ తెలుపుతున్నామని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమకు పూర్తి మద్దతు పలుకుతున్నారని అన్నారు. పేదలకు, బలహీన వర్గాలకు గుర్తింపుతో అండగా ఉండి ఆదుకునేది కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందించలేదని, కాలనీలో సైతం కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, పూర్తి స్థానాలు కైవసం చేసుకుంటామని అన్నారు. తాము బలపరిచే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మధు చైర్మన్ అంబీర్ శ్యామ్ రావు అన్నారు. బ్రాహ్మణపల్లిలో చేపట్టిన పల్లెనిద్రలో పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలను, పేదలను గుర్తించేది ఒక



పల్లెనిద్రలో భాగంగా నిద్ర పోతున్న నాయకులు

కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి, మద్ది మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణచారి, గైని శివాజీ, సమన్వయ కమిటీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్, సంతాజిగారి సుధాకర్‌రావు, జలంధర్‌రెడ్డి, రాజేందర్, నర్సారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లల సర్వే

• సర్వేను పరిశీలించిన మండల విద్యాధికారి




బడి బయట పిల్లలను గుర్తించిన అధికారులు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలో నిర్వహిస్తున్న బడి బయట పిల్లల సర్వేను మంగళవారం మండల విద్యాధికారి వై.తిరుపతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రతి సంవత్సరం నిర్వహించే బడి బయట పిల్లల గుర్తింపులో భాగంగా మండలంలో ఈనెల 11 నుంచి బడి బయట పిల్లల సర్వే జరుగుతుందన్నారు. ఇప్పటివరకు మండలంలోని రెండు కాంప్లెక్స్ పరిధిలో 21 మంది బడి బయట విద్యార్థులను గుర్తించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉచిత నిర్బంధ విద్య అమల్లో ఉన్నందున బడి ఈడు కలిగిన పిల్లలను ఎవరు కూడా పనులలో నియమించుకోకూడదని, అలా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ఆయన అన్నారు. మంగళవారం మంగుళూరు పరిధిలో ఉన్న ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించినట్టు తెలిపారు. అలాగే 15 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన వారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరిధిలో నడపబడుతున్న పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యలో చేరడానికి అవకాశం ఉందని ఆయన అన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట్ కాంప్లెక్స్ సిఆర్‌పి బి.శ్రీధర్‌కుమార్, మంగళూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్నందుకు గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, వీడీసీ అధ్యక్షుడు సూర్యకాంత్‌రెడ్డి, బాపురెడ్డి, వినోద్‌గౌడ్, రమేష్‌రెడ్డి, అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
4
బుధవారం | జనవరి 22, 2025 | www.navatelangana.com

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని వినాయక్ నగర్ కాలనీలో లోఓల్టేజ్ సమస్యను అధిగమించడానికి మంగళవారం కొత్తగా 100 ఏవిఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. కాలనీలో లోవోల్టేజీ సమస్యను పరిష్కారం అయ్యే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఒక 25 కెవిఏ, రెండు 15 కెవిఏ ట్రాన్స్‌ఫార్మర్‌లను తొలగించి కొత్త 100 కెవిఏ ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మహేష్, లైన్ ఇన్స్పెక్టర్ నరసయ్య, లైన్మెన్ మల్లేష్, ఎఎల్ఎం గణపతి, సత్యం పాల్గొన్నారు.



సీపీఐ ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ లెనిన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ.. కారల్ మార్క్స్, ఎంగిల్స్ రూపొందించిన మార్క్సిజం సిద్ధాంతాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసిన వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో మోడీ నాయకత్వంలో నిరంకుశ ప్రభుత్వం నడుస్తుందని దీనిని ఐక్యంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని, దీనికి ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంజిత్, బి.రఘు రామ్, హనుమాన్లు, దేవేందర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

కాలేయ రక్షణకు ముందు జాగ్రత్తలు అవసరం

- డాక్టర్ జైనీ నెహ్రు
- కాలేయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మధుమేహ వ్యాధిగ్రస్తులు, ఊబకాయం, ఆల్కహాల్ సేవించేవారి కాలేయం అపాయంలో ఉన్నట్టు గ్రహించాలని మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జైనీ నెహ్రు అన్నారు. ముందు జాగ్రత్తతో కాలేయ వ్యాధి నుండి బయట పడవచ్చు అని ఆమె అన్నారు. మంగళవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ మరియు మల్లు స్వరాజ్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కాలేయ వ్యాధి నిర్ధారణ పరీక్ష, మెడికల్ క్యాంపును ఆమె ప్రారంభించారు. గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు డాక్టర్ కౌశిక్ పొద్దుటూరి, డాక్టర్ రాహుల్ సామల, డాక్టర్ రవీంద్రనాథ్ సూరి క్యాంపును నిర్వహించారు. 6 వేల రూపాయల విలువ గల ఫైబ్రో స్కాన్ పరీక్షను ఉచితంగా నిర్వహించారు. అధిక కొలెస్ట్రాల్, మెటబాలిక్ సిండ్రోమ్, కాలేయ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. మందులు పంపిణీ చేశారు. క్యాన్సర్, లివర్, కిడ్నీ, లంగ్స్ సమస్యలు బాగా ముదిరిన తర్వాతనే వైద్యం తీసుకుంటున్నారని, ఇది ప్రమాద సంకేతానికి నిదర్శనమని ముందుగా పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నా మని, పేద, మధ్యతరగతి ప్రజలు వీటిని వినియోగించుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్రావు తెలిపారు. హెల్త్ క్యాంపులో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మదన్మోహన్, జిల్లా నాయకులు ఈవీఎల్ నారాయణ ,ప్రసాద్ రావు, శిర్ప హనుమాన్లు, లావు వీరయ్య, రాధా కిషన్, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, జార్జ్, శంకర్, అద్దంకి హుషాన్, బేబీ తదితరులు పాల్గొన్నారు. దాదాపుగా 200 మంది ఈ క్యాంపులో పాల్గొన్నారు.


కాలేయ పరీక్ష చేస్తున్న వైద్య సిబ్బంది


సలహాలు, సూచనలు ఇస్తున్న వైద్యులు

39వ సారి రక్తదానం

- పలువురికి ఆదర్శం.. నల్లగణేశ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన నల్ల గణేష్ గుప్తా ఆపదలో అవసరమైన వారికి రక్తదానం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు గణేష్ గుప్తా 39 సార్లు రక్తదానం చేసి ఎందరికో ప్రాణదానం చేశారు. రక్తదానం చేయడం నిర్జీవం అవుతున్న తరుణంలో ఏకధాటిగా రక్తదానం చేస్తూ ఆపదలో ఉన్న అభాగ్యులకు ప్రాణదాతగా నిలుస్తున్న గణేష్ గుప్తాను పలువురు అభినందిస్తున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో (ఓ పాజిటివ్) రక్తం అవసరం అవడంతో ఆస్పత్రి సిబ్బంది సూచనల మేరకు గర్భిణీ కుటుంబ సభ్యులు గణేష్ గుప్తాను ఫోన్ ద్వారా సంప్రదించారు. వెంటనే గణేష్ నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్తాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ గుప్తా మాట్లాడుతూ ఎన్నిసార్లు మనం రక్తదానం చేసిన మన శరీరానికి ఎలాంటి హాని జరగదన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఇంకా ఆరోగ్యంగా ఉంటామని స్పష్టం చేశారు. మనం చేసిన రక్తదానం ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడుతుందని, మన ఆరోగ్యం కూడా బాగుంటుందని, వీలైనంత వరకు అందరూ రక్తదానం చేయాలని కోరారు. తాను ప్రచారం కోసం ఎన్నిసార్లు రక్తదానం చేసినట్లు చెప్పుకోవడం లేదని, ఇలా రక్తదానం చేయడం చూసి కొందరైన ఆదర్శంగా తీసుకుంటారనే ఆశతో చెబుతున్నానే కానీ నా గొప్ప కోసం కాదన్నారు.


రక్తదానం చేస్తున్న గణేష్‌గుప్త

హైపర్ టెన్షన్ రోగుల వివరాల సేకరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిర్మన్‌పల్లి గ్రామంలో హైదరాబాద్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి మోకన్పల్లి సందీప్ పరిశోధన నిమిత్తం గ్రామంలో గల హైపర్ టెన్షన్ రోగుల నుంచి వివరాలను సేకరించినట్టు మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ తెలిపారు. హైపర్ టెన్షన్ రోగులు, మానసిక, సామాజిక, ప్రవర్తన వివరాలు, వాడుతున్న మందుల వివరాలు, వారి జీవన విధానం మొదలగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూపర్వైజర్ ఊహ శ్రీ, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, ఆరోగ్య కార్యకర్తలు శారద, భానుప్రియ, ఆశా కార్యకర్త బండ ప్రమీల పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలకు ఆండ్రాయిడ్ టెలివిజన్ సెట్ వితరణ


టీవీ అందజేస్తున్న రేగుంట దేవేందర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


మండలంలోని ఉప్లూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన కమ్మర్ పల్లి సింగిల్ విండో చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆండ్రాయిడ్ టెలివిజన్ సెట్ ను వితరణ చేశారు. ఈ మేరకు దేవేందర్ తన తండ్రి స్వర్గీయ రేగుంట రాజన్న జ్ఞాపకార్థం ఈ ఆండ్రాయిడ్ టెలివిజన్ సెట్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అందజేశారు. డిజిటల్ తరగతుల బోధన కొరకు ఆండ్రాయిడ్ టెలివిజన్ సెట్ ను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గిరిధర్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు సహకారం అందించడం అభినందనీయ మన్నారు. అనంతరం పాఠశాలకు చేయూతను అందించిన దేవేందర్ ను ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సోమ దశరథ్, సభ్యులు అశోక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఉపాధ్యాయులు సల్లూరి కిషన్ గౌడ్, సిరిమల్ల దేవన్న, రంగాచారి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, సుమలత, శిరీష, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పసుల రామ్మూర్తిపై ఫిర్యాదు

నవతెలంగాణ- నవీపేట్

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తిపై ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నవీపేట్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. సబ్బండ కులాల నాయకుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పసుల రామ్మూర్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్, చిన్నోళ్ల కుమార్, బందేల్ల ప్రసాద్, సిలుమల లాలు, చింతల సాయన్న, అశోక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడాకారుడు షేక్ ఖాజుకు సన్మానం



నవతెలంగాణ-డిచ్‌పల్లి

కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని కొత్తబాది కేపీఎల్ సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ లో 56 జట్లు పాల్గొనగా ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాజు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మెన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బ్యాట్ మాన్‌గా అవార్డు పొందారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తిర్మన్ పల్లి మాజీ ఎంపీటీసీ చింతల దాసు మాట్లాడుతూ గ్రామానికి చెందిన షేక్ ఖాజు మంచి క్రీడాకారుడని, గ్రామ, మండల స్థాయిలో ఎక్కడ క్రికెట్ టోర్నమెంట్ ఉన్న ఏదైన జట్టులో చేరి మంచి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరి మన్ననలను పొందుతారని అన్నారు. బాన్స్ వాడలో సైతం కేపిఎల్ సీజన్-4లో ప్రదర్శించిన ఆట తీరే నిదర్శనమన్నారు. ఇలాంటి క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం లభించి ఉంటే మరింతగా ఉత్సాహం వచ్చేదని ఆయన పేర్కొన్నారు. మంచి క్రీడా నైపుణ్యం ప్రదర్శించి గ్రామానికి, మండలానికి వన్నె తెచ్చినందుకు పులమలలతో, శాలువాతో ఘనంగా సన్మానించినట్లు వివరించారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శెట్టి బిరీష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కచ్చకాయల శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ముచ్చ గోపాల్, శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ బొక్క గంగాధర్, మైనారిటీ యువత పాల్గొన్నారు.

పసుపు బోర్డు ఏర్పాటులో
ఎమ్మెల్సీ కవిత కృషి ఎవరూ కాదనలేని సత్యం

- నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పసుపు బోర్డు ఏర్పాట్లు ఎమ్మెల్సీ కవిత కృషి ఎవరు కాదనలేని సత్యం అని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ తెలిపారు. మంగళవారం నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు ఏర్పాటు స్వాగతిస్తునామని తెలిపి పసుపు పంటకు మద్దతు ధర, పసుపు దిగుమతులను కట్టడి చేసే విధంగా కృషి చేయాలని చేసిన సూచనను పసుపు బోర్డు ఏర్పాటుకు తాను చేసిన కృషిని చెప్పుకుంటే మీకు వచ్చిన నష్టమేంటని ప్రశ్నించారు. కొద్ది మంది నాయకులు వారి స్థాయి మరచి పెద్ద నాయకులను విమర్శిస్తే పెద్దవాళం అవుతామని భ్రమ పడుతున్నారని అన్నారు. కవిత పసుపు బోర్డు ఏర్పాటు ఎన్నో సార్లు ప్రధాన మంత్రిని 5రాష్ట్రల ముఖ్యమంత్రులను కలిసి వినతులు అందించారని పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టిన పసుపు బోర్డు అంశాన్ని పార్లమెంట్ వేదికగా ప్రశ్నించారన్న విషయాన్నీ తెలుసుకోవాలని సూచించారు. కవిత పసుపు రైతుల సమస్యలపై చేసిన పోరాటానికి పార్లమెంట్ వేదికగా లేవనేత్తిన అంశాలకు గాను ఉత్తమ పార్లమెంటరియన్ అవార్డు సైతం ఈ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విషయాన్నీ తెలుసుకొని మాట్లాడాలని హితావు పలికారు. కవితపై అవాకులు చేవకులు మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ రోజు ఎవరో చెపితే ప్రెస్ మీట్ పెట్టిన నాయకులు మీ ఎంపీ అరవింద్ ని పసుపు బోర్డు గొప్పదా లేక టర్మారిక్ ఎక్సటెన్షన్ సెంటర్ గొప్పదో ప్రశించాలని కోరారు. పసుపు బోర్డు ఏర్పాటుకు కవిత ఎనలేని కృషి చేసారని ప్రస్తుత ఎంపీ అరవింద్ 5రోజుల్లో తెస్తానన్నా పసుపు బోర్డు కు 5సంవత్సరాల కాలయాపన తరువాత రాజకీయ లబ్ది కోసమే బోర్డు ప్రకటన చేసారని ఎందుకు బహిరంగ ప్రారంభ వేడుకలు నిర్వహించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్ చైర్మెన్ సుమన రెడ్డి మాజీ కార్పొరేటర్లు విశాలిని రెడ్డి, సిర్ప సువర్ణ, పార్టీ కార్మిక విభాగం ఆధ్యక్షురాలు విజయలక్ష్మి, పార్టీ నగర మహిళా ఆధ్యక్షురాలు గంగామణి, నాయకులు పంచరెడ్డి అనిత, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మేయర్

గుత్ప నుంచి మునిపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేయాలి

- జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు దినేష్
- తహసీల్దార్‌కు వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గుత్ప నుంచి మునిపల్లి లిఫ్ట్ పనులు పూర్తిచేయాలని నిజాంబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ అన్నారు. మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేచారు. మండలంలోని ఐదు గ్రామాలకు ఆర్మూర్ నియోజకవర్గంలోని ఐదు గ్రామాలకు కలిపి 23 కోట్ల 80 లక్షల పనులు ప్రారంభమై 80శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన 20శాతం పనులు గత ఆరు ఏడు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత ఎమ్మెల్యే ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందితే మే 2024 వరకు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ 2025 వచ్చిన పెండింగ్ పనులు పూర్తి కాలేదన్నారు. కావున త్వరగా పనులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్. మనోహబాద్ తిరుపతిరెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

అదనపు పోలీస్ కమిషనర్ అడ్మిన్ బస్వరెడ్డి

71 సెల్ ఫోన్ రికవరి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రతీఒక్కరు సెల్‌ఫోన్‌లను వాడడంలో అప్రమత్తంగా ఉండాలని అదనపు పోలీస్ కమిషనర్ అడ్మిన్ బస్వరెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో 71 సెల్‌ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరి చేసి బాధిత యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలపట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎవ్వరైనా వారి సెల్ ఫోన్ పోయినట్లయితే వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నంబర్‌ను ఙఙఙ.ఎవఱఞ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి సెల్‌ఫోన్‌ను పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందులో కృషిచేసిన పోలీసులను ప్రశంసా పత్రం ఇచ్చి అభినందించారు.


సెల్‌ఫోన్లు అందజేసిన ఏసీపీ

రుణమాఫీ అయిన రైతులకు క్రాప్‌లోన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ గ్రామంలో గల సింగిల్ విండోలో రుణమాఫీ అయిన రైతులకు క్రాప్‌లోన్ చెక్కులను కోపరేటివ్ బ్యాంక్‌లో మేనేజర్ చైర్మన్ మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ గంగారెడ్డి, డైరెక్టర్లు, బ్యాంక్ మేనేజర్ శ్యామ్, బ్యాంక్ సిబ్బంది, సంఘం సీఈఓ తిరుపతిరెడ్డి, అకౌంటెంట్ సాగర్, ఆయా గ్రామాల రైతులు, పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- అడిషనల్ కలెక్టర్ అంకిత్

నవతెలంగాణ-నవీపేట్

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, హాస్టళ్లను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మోడల్ హాస్టల్‌లో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు అనంతగిరి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని గ్రామసభను ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగ్ నాథ్, ఏవో నవీన్ కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.


గ్రామసభలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్

గ్రామసభల ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫొటో లేకపోవడంపై నిలదీత

- ప్రొటోకాల్ పాటించాలని బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులను గుర్తించేందుకు నిర్వహించిన గ్రామసభలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఫోటో లేకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్ ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఫోటో ఎందుకు పెట్టలేదని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాసను నిలదీశారు. ప్రొటోకాల్ ప్రకారం గ్రామ సభ ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫోటోను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో రాజ శ్రీనివాస్ మరోసారి ఇలా జరగకుండా చూస్తామని, ఎమ్మెల్యే ఫొటోతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయిస్తామని హామీ ఇవ్వడంతో బిఆర్ఎస్ నాయకులు శాంతించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జాక్రాన్‌పల్లి గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు చెక్కులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో రూరల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరీ వినోద్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు సైకిల్ టెక్ అక్బర్, జిల్లా జనరల్ సెక్రెటరీ గన్న లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

టీబీపై అవహనకు సహకరిచాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశ్రీ
- జిల్లా టీబీ ఫోరమ్ సమావేశం

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా టీబీ ఫోరం సమావేశం వైద్య అధికారి డాక్టర్ రాజశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్, పంచాయతీరాజ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ పుల్మనరీ విభాగం ప్రొఫెసర్, వివిధ ఎన్జీవోల సభ్యులు, ఎన్‌టిఈపి, హెల్త్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీబీ నిర్మూలనకు చేయాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు, టీబీపై అవహనకు అన్ని విభాగాలు సహకరిచాలని కోరారు. టీబీ నిర్ధారణ, చికిత్స, న్యూట్రిషన్ సపోర్ట్ కోసం ప్రతి నెల వెయ్యి రూపాయలు ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. జిల్లా టీబీ ఫోరమ్ ప్రతి ఆరు నెలలకు ఒకసారి జరుగుతుందని అన్నారు. సమావేశంలో జడ్పీ ఆఫీస్ ఏవో భరత్, జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ దేవి నాగేశ్వరి, ఐఎంఏ ప్రెసిడెంట్ శ్రీనివాస్, డాక్టర్ ప్రశాంత్, నరేష్ జిల్లా టీబీ కోఆర్డినేటర్ వివిధ ఎన్జీవో సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్

భీంగల్ సర్వసమాజ్ కమిటీ ఎన్నిక


ఎన్నికైన సర్వసమాజ్ కమిటీ

నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ మండల సర్వసమాజ్ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. నూతన సర్వ సమాజ్ అధ్యక్షుడిగా నీలం రవి, ఉపాధ్యక్షుడిగా బర్ల మోహన్, క్యాషియర్‌గా కాపు కుమ్మరి హరీష్, సెక్రటరీగా పర్స నవీన్ ఎన్నికయ్యారు. పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని నూతన సర్వ సమాజ్ కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులను ప్రజలు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డికి సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్ రూరల్ మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుపన్ పల్లి లో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తున్న బట్టు కృష్ణారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఆయన్ను అంబేద్కర్ భవనలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, నగర మేయర్ . నీతు కిరణ్, జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ చేతుల మీదుగా గురుపూజోత్సవం కార్యక్రమంలో సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు ప్రధానం చేశారు. అవార్డు రావడం సంతోషంగా ఉందని, దీనితో ఉపాధ్యాయ, సంఘ సేవా బాధ్యత మరింత పెరిగిందని సహచర ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.


ఉపాధ్యాయులు కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న పలువురు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-గాంధారి

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దపొతంగల్ మాజీ సర్పంచ్ బాల్ రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాయితి సాయిలు, కృష్ణగౌడ్, భూపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పల్లెనిద్రలో పాల్గొన్న నాయకులు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని చద్మల్ తండాకు చెందిన ప్రియాంకకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మోహన్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గైని సాయిలు, మాజీ ఉప సర్పంచ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అర్హులమైనా.. జాబితాలో పేర్లు లేవు

ప్రజాపాలన గ్రామసభలను ఉమ్మడి జిల్లాలోని పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాల లబ్దిదారుల లిస్టును అధికారులు గ్రామసభల్లో చదివి వినిపించారు. అయితే తాము అర్హులుగా ఉన్నా.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాబితాలో తమ పేర్లు లేవని పలువురు వాపోయారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులకు పలువురు కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.

- పలువురి ఆవేదన
- ప్రజాపాలన గ్రామసభల్లో వెల్లువెత్తిన దరఖాస్తులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

గాంధారి : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అన్ని తాండాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా లిస్టులో రానివారు అర్హులు ఎవరైనా ఉంటే 24వ తేదీలోపు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. మండలంలోని గౌరారం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో గందరగోళం నెలకొంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో మొత్తం రెండు కుటుంబాలకు చెందిన వారికే వచ్చాయని మిగతా వారికి రాలేవని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మార్చాలని గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్, తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, గాంధారి పంచాయతీ కార్యదర్శి నాగరాజు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : మండలంలోని వెంకంపల్లి, వదలపర్తి గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు పలు విషయాలపై గ్రామసభలో చర్చించారు. కార్యక్రమంలో ఏవో సాయికిరణ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలో ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం దరఖాస్తులను స్వీకరించినట్లు వారు పేర్కొన్నారు. గతంలో ప్రజా పాలనలో దరఖాస్తులు ఇచ్చినటువంటి లబ్ధిదారులు సైతం తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని వారు సూచించారు. మండలంలోని బాగేపల్లి గ్రామంలో తహసిల్దార్ వెంకటేష్ యాదవ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఐ రవికుమార్, ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. ఇంతవరకు దరఖాస్తులు చేసుకోలేని వారితో పాటు, దరఖాస్తు చేసుకున్న వారి సైతం తిరిగి దరఖాస్తు చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ సాయిలు, ఆగంటి సురేందర్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోర్గాం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో బోర్గాం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశానికి ఎంపీఓ రఫీ హైమద్ అధ్యక్షత వహించి గ్రామస్తులకు పలు సూచనలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి వారికి నాలుగు పథకాలను విడతల వారిగా అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి.రాణి, రెవెన్యూ సిబ్బంది గౌతమ్, ఏఈఓలు అజయ్, ప్రసాద్, గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ, రజిని, భాస్కర్, స్థానిక ప్రజాప్రతినిధులు మొయినొద్దీన్, రమేష్, హనుమంతరావు, కార్తీక్ యాదవ్, భూమారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని దండిగుట్ట గ్రామంలో మండల ప్రత్యేక అధికారి వాజ్జీద్ హుస్సేన్, గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఏపీఎం చిన్నయ్య, సీసీ భాస్కర్, గ్రామ కార్యదర్శి షీభ శబ్నం గ్రామసభలో పాల్గొని గ్రామస్తులకు లబ్దిదారుల ఎంపికపై వివరించారు. ప్రతి నిరుపేద దరఖాస్తులు చేసుకోవాలని వారు సూచించారు. అలాగే అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీలో తహసిల్దార్ శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు. ఆయన వెంట ఏపీఓ రమణ, గ్రామ కార్యదర్శి సునీల్ యాదవ్, ఏఈఓ గంగాసాగర్, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



నాగిరెడ్డిపేట్ : ప్రజాపాలన సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు

సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ..

తాడ్వాయి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని మండల ప్రత్యేక అధికారి రాజారామ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల వంటి సంక్షేమ పథకాలకు అర్హులైన పేదలు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. వివిధ పథకాల కింద అర్హులైన లబ్దిదారుల పేర్లు చదివి వినిపించారు. జాబితాలో పేర్లు రాణి లబ్దిదారులు ఆందోళనకు గురికావొద్దని, పూర్తి చేసిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎప్పుడైనా అందజేయవచ్చని ప్రభుత్వం అర్హులైన పేదల కోసం పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ఎవరైనా దుష్ప్రచారం చేస్తే నమ్మవద్దని అన్నారు, దేమీకలాన్, నందివాడ, చిట్యాల, ఎండ్రియాల్, బ్రాహ్మణపల్లి, కాలోజీవాడి, కృష్ణాజివాడి గ్రామాల్లో పంటలకు యోగ్యంగా లేని 450 ఎకరాల భూమిని సర్వేచేసి గుర్తించినట్లు ఏఈఓ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన గ్రామసభలో తహసీల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో రహీమొద్దిన్, వ్యవసాయశాఖ అధికారి నర్సింలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, బాలు, ప్రవీణ్, నాయకులు వెంకటరెడ్డి, బండారి సంజీవ్, జక్కుల మోహన్‌రెడ్డి, అంబీర్ శ్యామ్‌రావు, షౌకత్ అలీ, మేకల రాజు, సంతాజిగారి సుధాకర్‌రావు, ముదాం నరసింహులు, ఏనుగు నరసింహారెడ్డి, గైని శివాజీ, జలందర్‌రెడ్డి, మెట్టు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనకు అధిక సంఖ్యలో దరఖాస్తులు..

పిట్లం : ప్రజాపాలన గ్రామ సభలకు ప్రజల నుంచి అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో కమలాకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని అల్లాపూర్, అన్నారం, బండాపల్లి, బుర్నాపూర్, చిల్లెర్గి, కారేగావ్, కంబాపూర్, గౌరారం గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామసభలలో రేషన్ కార్డ్, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల కోసం తమ దరఖాస్తులను గ్రామసభలలో అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు, ఆయాశాఖల గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

లబ్దిదారుల గుర్తింపు..

మద్నూర్ : ఈ నెల 26 నుంచి అమలు కానున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ ఈ పథకాల అమలు కోసం మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన లబ్దిదారులను గుర్తించినట్లు గ్రామ కార్యదర్శి సందీప్ కుమార్ గ్రామసభలో నివేదికను చదివి ప్రజలకు వినిపించారు. ఈ గ్రామసభ గ్రామపంచాయతీ ప్రత్యేక, మండల అభివృద్ధి అధికారి రాణి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగరాజ్, డిప్యూటీ తహసీల్దార్ భారత్, ఏఈఓ సౌమ్య, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మద్నూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించనున్న పథకాల ఎంపిక సర్వేలో అధికారులు పారదర్శకత చేపట్టినట్టు తహసీల్దార్, పెద్దశక్కర్గ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎండి ముజీబ్ తెలిపారు. పెద్దశక్కర్గ గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలో ప్రభుత్వ పథకాల అమలు కోసం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టినట్టు వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జుక్కల్ : మండలంలోని పలు గ్రామాలలో గ్రామసభలను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్వాపూర్, చిన్నఎడ్గి గ్రామాలలో గ్రామసభలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సభలు గ్రామాలలో నెలకొన్న సమస్యలను, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందని లబ్దిదారులను గుర్తించేందుకు, అదేవిధంగా అనర్హులను తొలగించేందుకు ఈ గ్రామసభలు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆర్డీఓ, జుకర్ తహసీల్దార్, పలు గ్రామాల జీపి సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో గ్రామసభలు..

లింగంపేట్ : మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామసభలను నిర్వహించారు. అందులో భాగంగానే మండలంలోని మెంగారం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా పథకం కింద ఇటీవల నిర్వహించిన సర్వేలో సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించిందని తెలిపారు. మిగతా భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా నిబంధనల ప్రకారం ఒక కుటుంబం 20 రోజులైనా పనిచేసి ఉంటే ఆ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రూ.12వేల చొప్పున వ్యవసాయ కూలీలకు అందజేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని వివరించారు. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను వెల్లడించారు. కొత్తగా రేషన్ కార్డులు అవసరం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ గ్రామసభల్లో ఎమ్మార్వో నరేందర్, ఎంపీడీవో నరేష్, వ్యవసాయాధికారి అనిల్ కుమార్, ఎంపీఓ మలహరి, ఏపిఎం శ్రీనివాస్‌తో పాటు గ్రామ ప్రత్యేక అధికారులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

గ్రామ సభలో సమస్యల వెల్లువ..

బోధన్ : ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో నిర్వహించిన గ్రామ సభల్లో ప్రజలు పలు సమస్యలపై అధికారులకు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించిన బిల్లులు నేటి వరకు రాలేదని వాటిని మంజూరి చేయించాలని పలువురు సాలూర గ్రామ సభలో అధికారులకు విన్నవించారు. ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల మంజూరి కొంత మందికే మంజూరి కావడంతో పలువురు ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు. జాడీజమాల్‌పూర్, సాలంపాడ్ గ్రామ సభలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులు అందజేశారు. ఈ గ్రామ సభలలో సాలూర మండల తహశీల్దార్ శశిభూషణ్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జాడీలో ఏఓ శ్వేత, కార్యదర్శి దయాకర్‌రెడ్డి, సాలంపాడ్‌లో కార్యదర్శి హరిత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించిన అధికారులు పిట్లం : బుర్నాపూర్ గ్రామంలో గ్రామసభ

కామారెడ్డి(బీబీపేట్) : బిబిపేట్ మండలంలోని శేరిబిపేట్, శివరాంరెడ్డిపల్లి, కోనాపూర్ గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సభలలో ప్రజల నుంచి పలు దరఖాస్తులను స్వీకరించారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలు కొరకు గ్రామసభలు నిర్వహించినట్లు మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్ తెలిపారు. ఈ గ్రామసభల్లో ఆమోదం పొందిన అర్హులైన వారందరి దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో బంతిపూర్ణ చంద్రోదయ కుమార్, ఎంపీఓ అబ్బాగౌడ్, మండల వ్యవసాయాధికారి నరేందర్, అధికారులు ఎం.అనిల్, డి.వెంకట్ స్వామి, సిహెచ్.భరత్, వీరితోపాటు గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, వీవోఏలు, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభలకు హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్..

కామారెడ్డి : కామారెడ్డి పట్టణంలోని 2వ వార్డులో రామేశ్వర్‌పల్లిలో మంగళవారం నిర్వహించిన వార్డు సభలలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. కామారెడ్డి పట్టణంలోని రామేశ్వర్‌పల్లి 2వ, వార్డులో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన రైతుభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ అధికారులతో మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. అలాగే రేషన్ కార్డులో పేర్లు లేని వారు దిగులు చెందవద్దని తెలిపారు. రేషన్ కార్డులలో లేని వారి పేర్లను త్వరలోనే నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, వార్డు కౌన్సిలర్ సుతారి రవి, స్పెషల్ ఆఫీసర్, వార్డు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో గ్రామసభలు

నవతెలంగాణ-రామారెడ్డి/పొతంగల్

మండలంలోని గోకుల్ తాండ, గొల్లపల్లి, ఇసన్నపల్లి, మద్దికుంట, పోసానిపేట తో పాటు సింగరాయపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తిరుపతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

పొతంగల్ : మండల కేంద్రంలో ప్రజాపాలన గ్రామసభను బుధవారం నిర్వహించనున్నట్లు ప్రత్యేక పాలనా అధికారి చందర్ తెలియజేశారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ చంద్రకాంత్ మాట్లాడుతూ.. గ్రామ సభలో, అర్హత జాబితాను తయారు చేయడమే కాక, ఏవైనా సవరణలు ఉంటే చేసుకోవచ్చునని తెలిపారు. అర్హులైన లబ్దిదారులు, మండల కేంద్రంలో ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులు ఇవ్వవచ్చునని సూచించారు. కార్యక్రమానికి అందరూ సహకరించాలని తెలిపారు.

గణతంత్ర భారత్ - జాగృత భారత్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

భారత రాజ్యాంగ 75 సంవత్సరాల వజ్రోత్సవాలలో భాగంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 26 జనవరి నా గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగంపై సమీక్ష సెమినార్ కార్యక్రమం హైదరాబాద్ సార్వసత పరిషత్ లో నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం సెమినార్ ప్రతులను తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ కనకయ్య, డాక్టర్ అబ్దుల్ ఖవి, జమీల్, నాగరాజు ఆవిష్కరించారు.. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు పసుల చరణ్,సాజన్ శెట్టి,సత్యవతి, శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు లక్ష్మీ నారాయణ భరద్వాజ, డా.పులి జైపాల్, డా.శ్రీనివాస్ గౌడ్,రాము, రవికాంత్, దత్త హరి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం



సమావేశమైన పాలకవర్గ సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య అధ్యక్షతన పాలక వర్గ సాధారణ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ యొక్క అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన ఆదాయ, వ్యయాలను కార్యదర్శి మెర్సీ చదివి వినిపించారు. అనంతరం పలు అంశాలపై పాలకవర్గం సభ్యులు చర్చించి సమీక్షించారు. కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలాలలో పశువైద్య శిబిరాలు ఏర్పాటు విషయమై, మార్కెట్ కమిటీ ఆవరణలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి సభ్యులు చర్చించారు. ఇతర అంశాలపై పాలక వర్గ సభ్యులందరూ చర్చించి తీర్మానాలు చేసి వాటిని ఆమోదించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, డైరెక్టర్లు రిక్క ముత్తెన్న, జైడి మధులత శ్రీనివాస్, రొక్కం సంపత్, భుత్పురం మహిపాల్, లక్క రంజిత్, కిష్టి చిన్న బాబన్న, కోరిపెల్లి లింగారెడ్డి, నర్సాపురం జీవన్, బనావత్ రాములు, అబ్దుల్ నవీద్, బంగ్లా దేవేందర్, మార్కెట్ కమిటీ సూపర్ వైజర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న బంగారం అందజేత


నవతెలంగాణ-కంఠేశ్వర్

పోగొట్టుకున్న రూ.25వేల విలువగల బంగారాన్ని బాధితులకు నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం అప్పగించారు. ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం సాయంత్రం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కి డ్రంకెన్ డ్రైవ్ వెహికల్ షఉరిటీ కొరకు జనార్ధన్ వ్యక్తి రాగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు తన వద్ద ఉన్న 3 గ్రాముల బంగారాన్ని పోగొట్టుకోగా అట్టి బంగారాన్ని ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎండి.ఫైజుద్దీన్‌కి దొరకగా అట్టి వ్యక్తిని గుర్తించి మంగళవారం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ సిబ్బంది అతనికి అప్పగించారని తెలిపారు. సందర్భంగా కానిస్టేబుల్ ఫైజుద్దీన్‌ని ఇన్‌స్పెక్టర్ అభినందిస్తూ బాధితుడు సంతోషాన్ని వ్యక్తం చేసి, ధన్యవాదలు తెలియజేశారు.

కానిస్టేబుల్ పనితీరుపై ఇంచార్జి సీపీ ప్రశంస

నవతెలంగాణ-బోధన్

జనవరి నెలలో బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితులు పోగొట్టుకొన్న మొబైల్ ఫోన్‌లు రికవరీ చేయటంలో ఉత్తమ పనితీరు కనబరిచిన బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మన్ సింగ్‌ను మంగళవారం ఇంచార్జి సీపీ సింధూశర్మ ప్రశంసాపత్రాన్ని అందించి అభినందించారు. సీఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 38 ఫోన్లు రికవరీ చేసి జిల్లాలోనే రెండవ స్థానం పొందినట్టు సీఐ వెంకటనారాయణ తెలిపారు.



కానిస్టేబుల్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ఇంచార్జి సీపీ

దొరికితే దొంగలే

- వైద్యుల పేరుతో నకిలీల చెలామణి
- అక్రమ వసూళ్లపై జిల్లా వైద్యాధికారికి ఆర్ఎంపీ, పీఎంపీల ఫిర్యాదు
- కేసు నమోదు.. కొనసాగుతున్న పోలీసుల విచారణ

నవతెలంగాణ-లింగంపేట్

వైద్యుల పేరుతో ఎలాంటి అర్హత లేకుండా రైతులుగా చెలామణి అవుతూ నకిలీలు పెద్ద మొత్తంలో డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారు. అదేవిధంగా జిల్లా వైద్యాధికారి పేరుతో వసూళ్లకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. నకిలీ వైద్యులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇటీవల స్టార్ హాస్పిటల్‌లో ఎల్.రవీందర్‌రెడ్డి పేరుతో ఎంబిబిఎస్ ఫిజీషియన్‌గా చెలామణి అవుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. నకిలీ వైద్యుని గుట్టు బయటపడింది. ఆస్పత్రిలో నకిలీ వైద్యుల వ్యవహారం బయటపడడంతో ఒకరినొకరు అనుమానించుకునే పరిస్థితి ఏర్పడింది. వైద్య విద్యనభ్యసించి బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న వైద్యులు ఇలాంటి ఘటనలతో షాక్ అవుతున్నారు. ఎలాంటి అర్హతలు లేని వ్యక్తులు నకిలీ సర్టిఫికెట్లతో వచ్చి డాక్టర్లుగా చెలామణి అవడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

మరోవైపు ఏకంగా జిల్లా వైద్యాధికారి పేరుచెప్పి జిల్లాలోని ఆయా మండలాల్లో గత కొన్ని రోజులుగా డబ్బుల వసూళ్లకు పాల్పడిన వ్యక్తిని ఇటీవల లింగంపేట్ పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా వైద్యాధికారి పేరుతో తనిఖీ చేస్తూ.. లింగంపేట్ మండల కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీ ప్రథమ చికిత్స కేంద్రాల నిర్వాహకుల వద్ద డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని లింగంపేట్ మండలంలోని పిఎంపి, ఆర్ఎంపీలు జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి జిల్లా ఏరియాలో లింగాపూర్ గ్రామంలో పల్లె దావఖానాలో విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ అనే వ్యక్తి శుక్రవారం లింగంపేట్ గ్రామంలోని ప్రవేటు వైద్యులు రషీద్, ముబీన్‌ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసిన విషయం తెలిసిందే. అయితే జిల్లా వైద్య అధికారి పేరుతో తనిఖీల పేరుతో వసూళ్లకు పాల్పడిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ వైద్యులు లింగంపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. లింగంపేట ఎస్సై సుధాకర్ ఆర్ఎంపి పి.ఎం.పి ప్రైవేటు వైద్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేపడుతున్నారు.

అర్హులనే ఎంపిక చేయాలి

నవతెలంగాణ-దోమకొండ

మండలంలోని లింగుపల్లి, సీతారాంపల్లి గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ముసాయిదా లబ్దిదారుల జాబితాలను గ్రామసభల్లో పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సంజయ్‌రావు అధికారుల ఆధ్వర్యంలో పథకాల జాబితాను గ్రామస్తులకు మంగళవారం చదివి వినిపించారు. లింగుపల్లి, సీతారాంపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామసభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమి ఉన్న వారిని ఎంపిక చేశారని, భూమిలేని వారికి వచ్చే విధంగా చూడాలని కోరారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న తమ పేర్లు రాలేదని అనర్హుల పేర్లను ఎంపిక చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలోనూ అనర్హులను ఎంపిక చేస్తున్నారని, మంజూరుకు వచ్చిన దరఖాస్తులపై మళ్ళీ విచారణ చేయలని ఆయా గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. ఈ కార్యక్రమలో మండల ప్రత్యేక అధికారిని జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ రేఖ, రెవిన్యూ, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి సిబ్బంది, ఆశాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తులు